

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
గురువారం18 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# ‘స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్’ ప్రారంభం



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ‘స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్’ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం నాడు ప్రారంభిం చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల ఆరోగ్యం, సంక్షేమం కొరకు మొదలుపెట్టిన ఈ ‘స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్’ కార్యక్రమాన్ని వర్చ్యువల్ విధానంలో మధ్యప్రదేశ్‌లోని ధార్ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, వికసిత్ భారత్ ప్రయాణంలో మహిళలు, యువత, పేదలు, రైతులు మూల స్తంభాలని, వారి సంక్షేమానికి సంబంధించిన పథకాలను

2లో

## ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటే...

### కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుంది

- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు తమ కుటుంబాన్ని చక్కదిద్దుకుంటారనే సత్సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆరోగ్యమే పరిరక్షణగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మహిళలు కుటుంబంలో అందరి బాగోగులు చూసుకుంటూ సమయానికి భోజనం చేయక తదితర కారణాల వలన తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తారని, దాంతో ఆరోగ్య సమస్యలు మిగతా 2లో...




## ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా పనితీరు ఉండాలి

- గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా పనిచేయాలి
- ప్రజాహిత పనితీరుతో అధికారులు జిల్లాకు వన్నె తేవాలి
- విధి నిర్వహణలో ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- ఈ-ఆఫీస్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి
- దసరా మహోత్సవాలకు జిల్లా యంత్రాంగం సమాయత్తమవ్వాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో

# 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' ప్రారంభం









(మొదటిపేజీ తరువాయి)

జాతికి అంకితం చేస్తూన్నానన్నారు. మన దేశ పురోగమనానికి పునాది స్త్రీ శక్తి అని, ఒక తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు మొత్తం క్షేమంగా ఉంటుందని, అలాంటి తల్లి అనారోగ్యం పాలైతే కుటుంబ వ్యవస్థ మొత్తం కుప్పకూలుతుందని ప్రధాని మోదీ అన్నారు. అందుకే మహిళలకి ఆరోగ్యం, పై అవగాహన కల్పించి బలమైన కుటుంబాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఈ "స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోని తల్లులకి, సోదరీమణులకు అంకితం చేస్తున్నామన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక ప్రచార కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 17 నుండి ప్రారంభమయ్యి అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదిక వద్ద ఏర్పాటు చేసిన మోడల్ హెల్త్‌కేర్ కియోస్క్‌లను సందర్శించి వైద్య నిపుణులు, రోగులతో సంభాషించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ శాసన సభ సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, నందిగామ శాసన సభ సభ్యులు తంగిరాల సౌమ్య, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, డాక్టర్ జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డాక్టర్ జి. రఘునందన్, గవర్నర్ జాయింట్ సెక్రటరీ, పి.ఎస్. సూర్యప్రకాష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.








# ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా పనితీరు ఉండాలి

- గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా పనిచేయాలి
- ప్రజాహిత పనితీరుతో అధికారులు జిల్లాకు వన్నె తేవాలి
- విధి నిర్వహణలో ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- ఈ-ఆఫీస్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలి
- దసరా మహోత్సవాలకు జిల్లా యంత్రాంగం సమాయత్తమవ్వాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ ప్రాధాన్యతల ఆధారంగా అధికారులు పనితీరును మెరుగు పరుచుకోవాలని, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా గౌరవ ముఖ్య మంత్రి చేసిన సూచనలకు అనుగుణంగా పనిచేసి, జిల్లాకు వన్నె తేవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాస్థాయి అధికారులతో కలిసి ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులతో వీసీ నిర్వహించారు. రెండు రోజుల పాటు సచివాలయంలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో గౌరవ ముఖ్యమంత్రి చేసిన సూచనలను తెలియజేశారు. జీడీడీపీ, జీవీఏలో పురోగతికి అనుసరిం చాల్సిన వ్యూహాలను వివరించారు. రైతుల ఆదాయాలను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే ఉద్యాన, పశుసంవర్ధక రంగాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నా రు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టసారించాలన్నారు. డివిజనల్ స్థాయిలో ఆర్‌డీవోలతో పాటు ఇతర శాఖల అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావా లని సూచించారు. ఏ స్థాయిలో సమస్య పరిష్కారం అవుతుందో, దానికి ఎలాం టి పద్ధతి అనుసరించాలో కూడా తెలపాలన్నారు. దీనికై ప్రతిశాఖా జిల్లా నుంచి మండల స్థాయి వరకు సమస్య పరిష్కార విధానాన్ని తెలిపే ఫ్లో చార్ట్ లను తెలుగు, ఇంగ్లిష్‌లో రూపొందించాలన్నారు. పాలనలో పారదర్శకత అవసరం ఉన్న విషయాన్ని అధికారులు అంతా గ్రహించాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**తాగునీటి సరఫరా వ్యవస్థలపై అప్రమత్తంగా ఉండాలి**

జిల్లాలో ఎక్కడైనా తాగునీటి పైపులు పగలడం, పైపుల లీకేజీ వంటి సమస్యలు ఉంటే కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ నంబరు 91549 70454 కు తెలియజేయాలన్నారు. ఈ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని.. సంబంధిత ఫిర్యాదుదారుకు ఆ సమాచారం తెలపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. సమస్య పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ – స్పోక్ జిల్లాకు ఒక వరమని దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ప్రతి శాఖ కృషిచేయాలన్నారు. ప్రతి శాఖ దస్త్రాలను (ఫైల్స్) ఈ– ఆఫీస్‌లోనే పంపాలని చెప్పారు. విధి నిర్వహణలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. లక్షలాది భక్తులు హాజరయ్యే దసరా మహోత్సవాల సక్రమ నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుంది

(మొదటిపేజీ తరువాయి)

వస్తుంటాయన్నారు. వారికి ఆరోగ్యం బాగా లేకపోతే కుటుంబమంతా ఇబ్బంది పడతారని, మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు సగం పైగా బడ్జెట్ నిధులను వైద్య, విద్య రంగాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు విధిగా పాటించాలని లేకుంటే చిన్నప్పటి నుండే మధుమేహము, రక్తపోటు వంటి వ్యాధులకు గురవుతామన్నారు. తొలి దశలోనే గుర్తిస్తే వాటిని నివారించుకోవచ్చన్నారు. పంజాబ్ రాష్ట్రంలో ప్రతిరోజు రెండు రైళ్లలో ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు ఢిల్లీకి వెళుతున్నారని, అందులో ఎక్కువ మంది యూరియా మందులు అధికంగా వాడకం వలన జరుగుతోందన్నారు. ఇక్కడ వ్యవసాయ ఉత్పత్తుల కోసం అధికంగా క్రిమిసంహారక మందులు వాడటం వలననే ఇందుకు కారణం అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు దృష్టి సారించాలని, ఒక ఆవుతో 30 ఎకరాల పంటలు పండించవచ్చున్నారు. ప్రపంచంలోనే మన దేశ సంస్కృతికి ఎంతగానో గౌరవం దక్కుతోందన్నారు ఇదివరకు కోటి 50 లక్షల మందికే 25 లక్షల రూపాయల ఆరోగ్య బీమా సౌకర్యం ఉండేదని, కూటమి ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవల ట్రస్టు ద్వారా దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికే కాకుండా ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించే అవకాశం కల్పించామ



న్నారు. వైద్య సేవలను విస్తృతపరిచేందుకు నిధుల కొరత కారణంగా రాష్ట్రంలో 10 వైద్య కళాశాలలను ప్రైవేట్ భాగస్వామ్యంతో(పిపి పద్ధతిలో) నిర్మించేందుకు చర్యలు చేపట్టామని, దీంతో మరో 1000 మెడికల్ సీట్లు వస్తాయని, పేదవా రికి సీట్లు లభిస్తాయన్నారు. రాబోయే 2 సంవత్సరాల్లో వైద్య కళాశాలలను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడబిడ్డలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆనాడు డ్వాక్రా సంఘాలను ఏర్పరచడం వలన నేడు ఒక లక్ష కోట్ల రూపాయల నిధులు పొదుపు సంఘాల దగ్గర అందుబాటులో ఉన్నాయన్నారు. తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందా లేదా అని, ఏకరూప దుస్తులు, పుస్తకాలు, షూలు అందాయా లేదా అని మంత్రి విచారించగా విద్యార్థులందరూ అందుతున్నాయని గట్టిగా చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ చాలామంది మహిళలకు ఆరోగ్యపు అలవాట్లపై సరైన అవగాహన లేకపోవడం తో అనారోగ్యం పాలవుతున్నారని. ప్రోటీన్లు ఫైబర్ తదితర బలవర్ధకమైన ఆహారం ఎందులో ఉందో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. డి ఎం హెచ్ వో డాక్టర్ ఏ వెంకటరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి వచ్చే అక్టోబర్ మాసం 2 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలుత మంత్రివర్యులు వైద్య శిబిరాన్ని, మందులను పరిశీలించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జిల్లాకు వచ్చిన నూతన 108 అత్యవసర వాహనాన్ని మంత్రివర్యులు ఈ సందర్భంగా లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం క్యాన్సర్ పరీక్షల సంచార వాహనాన్ని పరిశీలించారుఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ వెంకటరావు, డి సి హెచ్ ఎస్ శేషగిరిరావు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ కుమార్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పలువురు వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**విజయవాడ మేజర్ న్యూస్ :** బీహార్ రాజధాని పాట్నాలో ఇటీవల జరిగిన 9వ లేజర్ రన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలో తమ విద్యార్థి షేక్ అలియా ద్వితీయ స్థానం సాధించడం తమకు గర్వకారణమని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ అన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాంశాల్లో అత్యంత ప్రతిభ కనబరచి పతకాలు సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ నిర్వహించి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుందా రామనారాయణ మాట్లాడుతూ, ఈ నెల 4 నుండి 7వ తేదీ వరకు బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన 9వ లేజర్ రన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలో తమ విద్యార్థి షేక్ అలియా ద్వితీయ స్థానం సాధించిందని తెలిపారు. అలాగే 8వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల మోడర్న్ పెంటాత్ లాన్ లేజర్ రన్ ఛాంపియన్ షిప్‌లో రెండవ స్థానం సాధించిందని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ పల్నాడు జిల్లాలో జరిగిందని చెప్పారు. అదేవిధంగా మరో విద్యార్థి డి.కార్తీక్ రోషన్ తిరుపతి జిల్లా నాయుడుపేట స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మోడర్న్ పెంటాత్ లాన్ లేజర్ రన్ ఛాంపియన్‌లో 3వ స్థానం సాధించిందని, మరో విద్యార్థి డి.డీజా నాథన్ శ్రీ 3వ స్థానం సాధించిందని తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ మూర్తి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

## బిజెపి సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి





**నాగాయలంక సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్త,పత్ర చివర, గ్రామ పంచాయతీ కి, సుదీర్ఘ కాలముగా పంచాయతీ 32 సంవత్సరాలు, అధ్యక్షుడి గా, పని చేసిన శ్రీ, భోగాది.వెంకటేశ్వరరావు స్వర్గస్తు లైనారు.దివిసీమ తుఫానులో నష్టపోయిన గ్రామాన్ని నిర్మించిన వాళ్లలో ముఖ్య నాయకుడు భోగాది. వెంకటేశ్వరరావు మరణం పార్టీకి తీరని లోటని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తిరువూరు బుచ్చిరాజు, అన్నారు ఈరోజు పత్రచివర, గ్రామంలోని పార్టీ ముఖ్య నాయకులు, తుంగల.మురళీకృష్ణ చెన్నగిరి. లతా మోహన్, భోగాది.రమాదేవి, బిజెపి మండల అధ్యక్షుడు గుడివాక. శివాజీ, తో కలిసి భోగాది. వెంకటేశ్వరరావు భౌతిక దేహానికి బిజెపి జెండా కప్పి నివాళులు అర్పించారు.

## మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కార్యక్రమాలు



**నాగాయలంక సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కార్యక్రమాలు 45 వ,రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా, కృష్ణాజిల్లా ప్రాజెక్టు కమిటీ చైర్మన్, దేవన బోయిన. వెంకటేశ్వరరావు, కృష్ణారావు, విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు,ముఖ్యఅతిథిగా విచ్చేసిన, దేవన బోయిన. వెంకటేశ్వరరావుని, సన్మానించి,నారు.కార్యక్రమానికి,స్వర్గీయ మండల వెంకట కృష్ణారావు అభిమానులు అయిన మహిళా మణులు,కమిటీ సభ్యులైన ప్రేమాల బాబురావు, మాదివాడ అర్జున్ రావు మెండు.లక్ష్మణరావు, బండ్రెడ్డి.నాగ మల్లికార్జున్ రావు,గుడివాక శివరావు బిజెపి మండల ప్రెసిడెంట్ గుడివాడ శివాజీ బిజెపి సీనియర్ నాయకులు చన్నగిరి లతామోహన్, సబ్బినేని వెంకటేశ్వరరావు, తలశిల.రామకృష్ణ(చౌదరి మాష్టార్) పిరాటి శ్రీనివాసరావు భోగి రెడ్డి బుజ్జి ముక్కోల్లు.శివరావు, బావ దేవరపల్లి సర్పంచ్, మండలి.ఉదయ భాస్కర్, సుబ్బారావు, షేక్ జానీ,మార్కెటింగ్ యార్డ్ కమిటీసభ్యులు, ఉప్పల,ప్రసాద్, తాడేపల్లి.పాపారావు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అనంతరం మిఠాయిలు పంచినారు.

## చిన్నారి లావణ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో గుమ్మడి నిర్మలరావు కుమార్తె లావణ్య పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. పామర్రు లోని ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న లావణ్య జ్వరంతో బాధపడుతూ ఈ నెల 9వ తేదీన మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన లావణ్య పెదకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే కుటుంబానికి ఆయన ఆర్థిక సహాయం కూడా అందించారు.



## మోదీ జన్మదినోత్సవం సందర్భంగా పి.ఆర్.కే ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

**గన్నవరం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గన్నవరం ప్రాంతంలో పి.ఆర్.కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం గ్రామ సచివాలయం- 2 లో జాతీయ క్షయ నిర్మూలన అవగాహన కార్యక్రమం చేపట్టారు. అలాగే గన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గొల్లన పల్లి గ్రామంలోని లైట్ హోమ్ పాఠశాలలో కేక్ కట్ చేసి మోదీ జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నింటిలోనూ పి.ఆర్.కే ఫౌండేషన్ చైర్మన్ పొరా రామకృష్ణ ముందుండి సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఆయనతో పాటు గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, బిజెపి ప్రధాన కార్యదర్శి శేషు కుమార్, ఆరోగ్య సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జబ్బార్ సాహెబ్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కైలే



**తొట్లవల్లూరు మేజర్ న్యూస్:** మండలంలోని ఐలూరు గ్రామస్తులు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ లతీఫ్ హుస్సేన్ తండ్రి షేక్ జబ్బార్ సాహెబ్ అనారోగ్యం తో మృతి చెందగా పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ జబ్బార్ మృతదేహానికి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల పరిధిలోని గురువిందపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంతో మరణించిన వైసీపీ కార్యకర్త కనుమూరి నరసింహారావు కుటుంబం సభ్యులను పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కైలే అనిల్ కుమార్ తో పాటు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారి లావణ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో గుమ్మడి నిర్మలరావు కుమార్తె లావణ్య పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. పామర్రులోని ప్రైవేటు పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న లావణ్య జ్వరంతో బాధపడుతూ ఈ నెల 9వ తేదీన మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన లావణ్య పెదకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే కుటుంబానికి ఆయన ఆర్థిక సహాయం కూడా అందించారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి రిఫ్రెష్ చేసిన మీటియర్ 350 శ్రేణి



**విజయవాడ మేజర్ న్యూస్ :** మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్, భారతదేశంలో పూర్తిగా సరికొత్త, రిఫ్రెష్ చేసిన మీటియర్ 350 శ్రేణిని విడుదల చేస్తున్నామని ప్రకటించింది. బంగారు సూర్యాస్తమయాలు, వైండింగ్ హైవేలు, ప్రశాంతంగా సాగే ప్రయాణాల కోసం ప్రత్యేకంగా తయారైన మీటియర్ 350, దాని స్పష్టమైన క్రూయిజర్ డిజైన్, లక్షణం, సున్నితమైన పనితీరు, రిలాక్స్ రైడింగ్ ఎర్గోనామిక్స్‌తో మిడ్ సైజ్ క్రూయిజర్ విభాగంలో కొలమానాలను నెలకొల్పుతూనే ఉంది. దేశంలో 2020లో విడుదలైన మీటియర్ 350, శ్రమరహితంగా లాంగ్ రైడ్‌లు, మెరుగైన నగర ప్రయాణాలకు ఒక శుద్ధి చేయబడిన, అందుబాటులో ఉండే మోటార్‌సైకిల్‌గా గుర్తింపు దక్కించుకుంది. రిఫ్రెష్ అయిన అవతార్‌లో, మోటార్‌సైకిల్ దాని వేరియంట్‌లలో కొత్త ఫీచర్లు, అప్‌గ్రేడ్‌లతో వస్తోంది. ఏడు అద్భుతమైన కొత్త రంగులలో ఫైర్‌బాల్, స్టెల్లర్, అరోరా, సూపర్ నోవా వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది.

## జొమాటోతో మేక్‌మైట్రిప్ భాగస్వామ్యం

make my trip

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ, మేక్‌మైట్రిప్, భారతదేశపు ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోతో చేతులు కలిపి, రైలు ప్రయాణీకులకు వారి సీట్లకు నేరుగా భోజనాన్ని డెలివరీ చేసే సౌలభ్యాన్ని అందించింది. మేక్‌మైట్రిప్ యాప్ లో రైలు టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రయాణికులు 130 పైగా స్టేషన్లలో జొమాటోలో జాబితా చేయబడిన 40 వేలకు పైగా రెస్టారెంట్ భాగస్వాముల నుండి ఆహారాన్ని ఆర్డర్ చేయవచ్చు. అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, క్విక్ స్నాక్స్ వంటి వాటిని తన ప్రొప్రైటరీ 'లైవ్ ట్రైన్ స్టేటస్' సాధనాన్ని ఉపయోగించడం ద్వారా, ప్రయాణికులను అత్యంత అనుకూలమైన సమయంలో ఆర్డర్లు ఇవ్వడాన్ని ప్రోత్సహించడానికి ఈ ప్లాట్‌ఫామ్‌కు వీలు కల్పిస్తుంది.

## వాట్సాప్ రెండవ వ్యాపార సదస్సులో నూతన ఫీచర్ల ప్రదర్శన



**విజయవాడ మేజర్ న్యూస్ :** ముంబైలో జరిగిన తన రెండవ వార్షిక బిజినెస్ సమ్మిట్‌లో వాట్సాప్ నూతన టూల్స్, మెరుగైన ఫీచర్లను ఆవిష్కరించింది. ఇవి ప్రత్యేకంగా లోతైన కస్టమర్ కనెక్షన్లను పెంపొందించడానికి రూపొందించబడ్డాయి. ఇప్పటికే ఉన్న విస్తృత సామర్థ్యాలపై ఆధారపడి, వాట్సాప్ ఇప్పుడు చిన్న వ్యాపారాల కోసం కొత్త చెల్లింపు పరిష్కారాన్ని ప్రవేశపెట్టింది. ట్యాప్‌తో క్యూఆర్ కోడ్లను షేర్ చేయడం ద్వారా, వినియోగదారులు తమకు ఇష్టమైన చెల్లింపు పద్ధతిని ఉపయోగించి నేరుగా వాట్సాప్‌లోనే సురక్షితమైన, సౌకర్యవంతమైన చెల్లింపులు చేయగలరు. ఇన్-యాప్ కాలింగ్, బిజినెస్ ఏఐతో కస్టమర్ మద్దతును విస్తృత స్థాయిలో అందిస్తుంది. వ్యాపారాలకు ఇప్పుడు ఒకే యాడ్స్ మేనేజర్ ద్వారా వాట్సాప్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లపై తమ మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించుకోవడం, నిర్వహించుకోవడం సులభం అవుతోంది.

## తనైరా నుంచి 'మియారా' పండుగ కలెక్షన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** టాటా సంస్థకు చెందిన మహిళల ఎత్నిక్ వస్త్రాల బ్రాండ్ తనైరా, తమ పండుగ కలెక్షన్, 'మియారా: క్రాఫ్టెడ్ బై హ్యాండ్, రూటెడ్ ఇన్ ప్యూరిటీ' పేరిట విడుదల చేసింది. నేటి మహిళల కోసం చేతితో తయారు చేసిన ఈ శ్రేణి, సమకాలీన డిజైన్లను సాంప్రదాయ పనితనంతో మిళితం చేస్తుంది. విభిన్నంగా నిలిపే వైవిధ్యమైన డిజైన్ భాషను తెస్తుంది. విభిన్న నేత సంప్రదాయాలలో పట్టు, కాటన్లను కలిగి ఉన్న మియారా, వ్యక్తిగత ఆనందంగా లేదా ప్రతిష్టాత్మకమైన బహుమతిగా ఎంచుకున్నప్పటికీ, ప్రతి వేడుక క్షణాన్ని ఉన్నతీకరించడానికి రూపొందించబడింది. ఈ వేడుక స్ఫూర్తికి తోడుగా, తనైరా తాజా ప్రచారం 'ది గిఫ్ట్ ఆఫ్ ప్యూర్ లవ్' చీరను పండుగ సీజన్‌లో ప్రేమ శాశ్వత గుర్తుగా వేడుక జరుపుకుంటుంది.



### కలెక్టరేట్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి...

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంప్రదాయ కళలు, కళాకారుల క్షేమం, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని.. విశ్వకర్మ యోజన ద్వారా సాధికారిత కల్పించేందుకు కృషిచేస్తున్నాయన్నారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేతివృత్తుల కళాకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆధునిక నైపుణ్యాల సముపార్జన ద్వారా చేతివృత్తులకు కొత్త వైభవం వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయావరణలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారుల తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ జయంతిని దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలోని ప్రజలు ఎంతో నిష్టతో జరుపుతారని, పశ్చిమ బెంగాల్లోని హల్దియా పారిశ్రామిక ప్రాంతం విశ్వకర్మ పూజకు ప్రసిద్ధి చెందిందని తెలిపారు. కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో, దుకాణాలలో, విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారు. ఇంజనీరింగ్ ఆర్కిటెక్చర్ వాళ్ళు మాత్రమే కాకుండా వివిధ రకాల చేతి వృత్తుల వారు, హస్త కళాకారులు, మెకానిక్ లు స్మితులు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు, మొదలైన వారు కూడా ఎంతో నియమ నిష్టలతో జరుపుతారు. ఈ ఆధునిక యుగంలో ఆయన సిద్ధాంతాలు, సృజనాత్మకతకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని కష్టపడే తత్వాన్ని పట్టుదలను, నైపుణ్యాన్ని అలవర్చుకుంటే ఎంత కష్టమైనా పనినైనా తేలికగా సాధించవచ్చు అని తెలియచెప్పే విశ్వకర్మ అందరికీ ఆదర్శప్రాయుడని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బాలబాలికల ఆటలపోటీలు



**పెడన, మేజర్ న్యూస్:** బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటమూలలో మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల ఆటల పోటీలు నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు చింతలపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆటల పోటీల్లో పెడన మండలానికి చెందిన అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి వై. హరనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాటల పోటీల ప్రారంభానికి ముందు కోర్టులను ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని ప్రతి రోజు వ్యాయామం తప్పనిసరిగా నేర్చుకోవాలని తెలిపారు. ఆటలలో సీనియర్,జూనియర్ కబడ్డీ కోకో వాలీబాల్ చెస్ షటిల్ యోగా పోటీలు నిర్వహించామన్నారు. ఈ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జిల్లాస్థాయిలో ఆడే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్,సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## సమాజ నిర్మాణానికి 5 వృత్తులను కల్పించిన ఆరాధ్యదైవం శ్రీ విశ్వకర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని నగరంలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ విశ్వకర్మ అనంత విశ్వానికి సృష్టికర్త అని, సమాజ నిర్మాణంలో 5 వృత్తులు ఉండాలని వాటిని ఏర్పరిచారన్నారు. ఆయన మనందరికీ ఆరాధ్య దైవం అన్నారు. వారి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున రాష్ట్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ రోజున అందరము ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించుకుంటున్నామన్నారు. అందరికీ స్వామివారి ఆశీర్వచనాలు అందాలని కోరుకుంటున్నానన్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని అన్ని వృత్తులు వారు వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఇవాళ బహుళ జాతి సంస్థలు ముందుకు వచ్చాయని దానికి తగిన విధంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుఎం ఎస్ ఎం ఈ, కేంద్ర ప్రభుత్వం, బ్యాంకు పథకాల సహకారంతో మరింత వృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన సీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ సృష్టిలో మొట్టమొదటి వాస్తు శిల్పి, బ్రహ్మదేవుని మానస పుత్రుడు శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... ప్రపంచ సృష్టి సందర్భంలో వాస్తు శిల్పానికి ఆద్యుడు, బ్రహ్మదేవుని మానసపుత్రుడిగా పరిగణించబడే విశ్వకర్మ భగవానుడు శిల్పకళ, వాస్తుకళ, యాంత్రిక విజ్ఞానానికి మూలాధారంగా నిలిచారని, వేదాల్లోనూ, పురాణాల్లోనూ ఆయన్ని "దివ్య వాస్తుశిల్పి"గా, "దేవ శిల్పి"గా స్మరించేవారని, విశ్వకర్మ జయంతి ప్రతి ఒక్కరికీ కేవలం ఆధ్యాత్మిక ఉత్సవమే కాకుండా, కష్టపడి పని చేసే వారికి స్ఫూర్తినిచ్చే రోజు అని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి శక్తి, సృష్టిశీలత, క్రమశిక్షణ మనందరికీ ఆదర్శం కావాలని అభిప్రాయపడ్డారు.– పోలీసు విధుల్లోనూ శ్రమ, నైపుణ్యం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని గుర్తు చేశారు. "మన దేశం పురోగతికి కష్టపడే కార్మికులు, శిల్పులు ఎంత ముఖ్యమో, సమాజంలో శాంతి భద్రతలకు పోలీసుల శ్రమ అంతే కీలకం" అని అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్‌తోపాటు, ఇతర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### విశ్వకర్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలను వి యం సి సిబ్బంది తో అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, మేనేజర్ ప్రభావతి ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ పటానికి పూలమాల అర్పించారు, ఈ సందర్భంగా అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, మేనేజర్ ప్రభావతి మాట్లాడుతూ విశ్వకర్మ బ్రహ్మ దేవుని కుమారునిగా పురాణాలు చెబుతున్నాయి. విశ్వకర్మ సకల కళలకు ఆదిదేవుడు, అధిపతిని, దేవలోకాలను నిర్మించిన భవన శిల్పి, వాస్తు శిల్పి, స్థపతని (ఆర్కిటెక్చర్). దేవతలకు ఆకాశాన విహరించే పుష్పక విమానాలు, ఆయుధాలు, వివిధ రకాల సువర్ణాభరణాలు, పనిముట్లను సృష్టించి ఇచ్చిన రూప శిల్పిని, విశ్వకర్మ భగవానుడు సమస్త హస్తకళలన్నింటికి ఆది దేవుడు, విశ్వము ప్రధాన రూపశిల్పి అని, విశ్వకర్మ ప్రపంచానికి ద్వైవ యాంత్రికుడు (ఇంజనీరు) అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ సూపరిండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లపల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** దేవ వాస్తుశిల్పి విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను చల్లపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీవీరబ్రహ్మేం ద్రస్వామి ఆలయం వద్ద విశ్వకర్మ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ధ్వజాన్ని ఆవిష్కరించి, విశ్వకర్మ భగవానుని చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. సూర్యుడు కన్యా సంక్రమణంలోకి ప్రవేశించిన రోజున విశ్వకర్మ జయంతిగా జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారమనీ, పంచవృత్తులకు అధిపతిగా, సృష్టికర్తగా విశ్వకర్మకు వేదాలలో విశిష్టస్థానం ఉందని వక్తలు తెలిపారు.



దేశవ్యాప్తంగా జరుపుకునే విశ్వకర్మ జయంతి రోజును కేంద్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని ఈ సందర్భంగా నేతలు విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఎంపీడీవో ఓలేటి వెంకట రమణ, చల్లపల్లి ఎన్జీవో యూనిట్ నాయకులు పూసపాటి బ్రహ్మానందరావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, జిల్లా మాజీ కోశాధికారి కేశనకుర్తి శరత్ బాబు చల్లపల్లి మండల అధ్యక్షుడు శామీరుపేట సాయిబాబు, నేతలు కావూరు పరమేశ్వరరావు, డోలా శ్రీనివాసరావు, అయ్యంకి నాగబ్రహ్మాచారి, అద్దంకి సత్యనారాయణ, పట్నాల రాజేశ్వరరావు, శామీరుపేట నాగరాజు, కేశనకుర్తి రవీంద్రబాబు, యలమర్తి శేఖర్, శామీరుపేట సత్యనారాయణ, మధు, సుతారి నాగప్రసాద్, అయ్యంకి రాహుల్ బ్రహ్మతేజ, భవిరి దీపక్, పి.రాజ్ కిరణ్, కాద రాజేష్, ఉపాధ్యాయసంఘం నేత జి.వి.తాతారావు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర సాధనలో ఎన్ఎస్ఎస్ కీలకం



### కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సాధనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్ఫూర్తి దాయకమైన పాత్ర పోషించాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. బుధవారం సెనేట్ హాల్ లో విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో "స్వర్ణాంధ్ర" కార్యక్రమం లో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు గ్రామాల్లో చేపట్టవలసిన సేవా కార్యక్రమాలపై విస్తృత చర్చ జరిగింది. గ్రామీణాభివృద్ధి కోసం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల స్ఫూర్తిదాయకమైన పాత్రను వివరించి, సమాజానికి ఉపయోగపడే విధంగా క్రింది సేవలు చేయాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణ కు చెట్ల నాటడం, ప్లాస్టిక్ రహిత గ్రామాల గా తీర్చిదిద్ద డానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేలాఉచిత మెడికల్ క్యాంపులు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు డిజిటల్ లిటరసీ శిక్షణ పై అవగాహన కల్పించాలని కోరారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా గ్రామస్థులను భాగస్వాములు చేసి శుభ్రతా డ్రైవ్‌లు చేపట్టాలన్నారు. ఓటర్ల నమోదు, మహిళా సాధికారత, యువతకు కెరీర్ మార్గదర్శకత లాంటి విషయాలు పై చైతన్యం కలిగించాలని కోరారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం. శ్రావణి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సల్మా, డా. రవి,డా. శివ శేషారెడ్డి, పిడి గోపి, డా. కవిత,డా. శాంతి, డా. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన సన్ స్టార్ స్కూల్ విద్యార్థులు






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు మచిలీపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన ఆటల పోటీలలో సన్ స్టార్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. చెస్ విభాగంలో సన్ స్టార్ స్కూల్ నుంచి అండర్ 14 బాయ్స్ విభాగంలో ఎన్.సాయి ప్రీతమ్ ప్రథమ స్థానం, అండర్ 17 బాయ్స్ విభాగంలో వి.అశ్వత్ మూడో స్థానం, అండర్ 14 గర్ల్స్ విభాగంలో జాశ్రీత ద్వితీయ స్థానం, అండర్ 17 గర్ల్స్ విభాగంలో పి.హర్షిత మొదటి స్థానం, ఎం.వర్షిత ద్వితీయ స్థానంలో నిలిచి నియోజకవర్గంలో పేరు ప్రఖ్యాతులు సాధించారు. ఈ విద్యార్థులను స్కూల్ డైరెక్టర్స్ పి.శ్రీరామ్, బి.అయ్యప్ప స్వామి ఉపాధ్యాయులు అభినందించి, ముమ్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీస్సులు అందించారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజా



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కుల ను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం పంపిణీ చేశారు. మండల కేంద్రమైన పమిడిముక్కల లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఫత్తేలంక గ్రామానికి చెందిన సయ్యద్ హలీమా కు 22,095 రూపాయలు, షేక్ షైరా బేగం కు 37,378 రూపాయలు, మంత్రివాడ గ్రామానికి చెందిన నాలి శ్రీనివాసరావు కు 61,727 రూపాయలు, మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన ద్రోణవల్లి వెంకట నారాయణ కు 25,530 రూపాయలు, లంకపల్లి గ్రామానికి చెందిన దోనేపూడి వెంకటేశ్వరరావు కు 1,80,794 రూపాయలు, ఐనంపూడి గ్రామానికి చెందిన కూడేటి రామ్ సాయి కి 26,218 రూపాయలు, పెనుమత్స గ్రామానికి చెందిన సూరపనేని లీలాకృష్ణ కు 93,169 రూపాయలు వంతున మంజూరైన చెక్కులను కుమార్ రాజా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు చిగురుపాటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనలతో, సేవకులుగా దేవాలయాల కమిటీలు పనిచేయాలి




**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**అంబరాన్ని అంటేలా జరిగిన శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం**

**నూతన కమిటీ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు**

**భక్తుల భాగస్వామ్యంతో కమిటీల సభ్యులు దేవాలయాల వైభవాలను పెంపొందించాలి**

**సేవా దృక్పథం,ఆధ్యాత్మిక చింతనలు ఉన్నవారినే దేవాలయాల కమిటీల్లో నియమించాం**

**దేవుళ్లను అపహాస్యం చేసిన వారు పుట్టగతులు లేకుండా పోయారు**

**గుడ్లవల్లేరు సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్:** దేవాలయాల కమిటీ సభ్యులుగా నియమితులైన వారు పాలకులుగా కాక దైవ చింతనతో, సేవకులుగా దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆధ్యాత్మిక చింతనాలు కలిగిన వారికే నియోజకవర్గంలోని దేవాలయాల్లో కమిటీ సభ్యులుగా నియమించినట్లు ఆయన చెప్పారు. కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాలు బుధవారం ఉదయం ఘనంగా జరిగాయి. వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండలంలోని అంగలూరు గ్రామం నుండి దేవస్థానం వరకు కమిటీ చైర్మన్ ఈడే మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ద్విచక్ర వాహన ర్యాలీలో ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవస్థానం వద్ద దేవాదాయ శాఖ అధికారులు, వేదపండితులు ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన ప్రాంగణంలో ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఈడే మోహన్, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాము సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టగ వారికి వేద పండితులు వేద ఆశీర్వచనాలను అందజేశారు.అనంతరం దేవస్థానంలో జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఉత్సవ ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ పండగ వాతావరణంలో కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరగడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. దేవస్థాన సాంప్రదాయాలను కొనసాగిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనలు పెంపొందిస్తూ దేవస్థాన పవిత్రతను కాపాడేలా కమిటీ సభ్యులు బాధ్యతతో భగవంతుని సేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రాము సూచించారు. సేవా దృక్పథం ఆధ్యాత్మిక చింతనలు ఉన్నవారినే దేవాలయాల కమిటీ సభ్యులుగా నియమించామని నూతన కమిటీలు భక్తుల భాగస్వామ్యంతో దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే రాము కోరారు. గత ప్రభుత్వాలు దేవాలయల ప్రతిష్టలను దిగజార్చి, దేవుళ్లను అపహాస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి నీచులందరూ నేడు పుట్టగతులు లేకుండా పోయారన్నారు. ప్రజలందరిపై అమ్మలుకన్న అమ్మ శ్రీ కొండల మ్మ వారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ప్రసిద్ధిగాంచిన శ్రీ కొండలమ్మ ఆలయ వైభవాన్ని మరింత పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని నూతన కమిటీ చైర్మన్ ఈడే మోహన్,, ఈవో ఆకుల కొండలరావు పేర్కొన్నారు. ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని తెలియజే శారు. సభ అనంతరం ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఈడే మోహన్ కమిటీ సభ్యులు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కల్లేపల్లి సుగుణ శేఖర్, వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్రబాబు, పెద్దిబోయిన శ్యామలాదేవి, లక్ష్మీ పావనిలను కూటమి నాయకులు, భక్తులు, మండల ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ డబ్ల్యూ ఎస్ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ పుల్లయ్య, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు యలవర్తి శ్రీనివాసరావు, జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు పొట్లూరి రవి, చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ నియోజకవర్గం కూటమి పార్టీల నాయకుల అట్లూరి దిలీప్, సాయన పుష్పావతి, సురే లక్ష్మీనారాయణ, రాధా రంగా మిత్రమండలి బుల్లెట్ ధర్మారావు, జంగం మోహన్ రావు, కృష్ణా మిల్క్ యూనియన్ వల్లభనేని బాబురావు, పేర్ని జగన్, మల్లిపెద్ది సుబ్రమణ్యం, వాసే మురళి, కొడాలి రామరాజు, సందు పవన్, దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు, పెద్ద సంఖ్యలో భక్తులు, నియోజకవర్గ పరిధిలోని కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి ఒకొక్కరికి వారం రోజులపాటు జైలు శిక్ష

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో బుధవారం 3వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం నలుగురు మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను ఏడవ అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కమ్ రైల్వే కోర్టు లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ నలుగురు వ్యక్తులకు ఒకొక్కరికి వారం రోజులపాటు జైలు శిక్ష విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని సీపీ ఎస్.వి.రాజశేఖరబాబు తెలియజేశారు.

## మహిళలందరకూ మెరుగైన వైద్యం



**మొవ్వ మేజర్ న్యూస్ :** దేశంలోని మహిళలందరకు మెరుగైన వైద్యం అందించటమే స్వస్థనారి ససస్ ససక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని స్థానిక శాసనసభ్యులు వర్ల. కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వస్థనారి ససక్తే పరివార్ అభియాన్ కార్యక్రమం కింద వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు కార్యక్రమంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకం కింద రక్తహీనత, క్యాన్సర్ వంటి వ్యాధులకు ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు గ్రామాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే ఇందిరా,జడ్పిటిసి సభ్యులు ఆర్ పార్వతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ దుర్గా శైలజ రెడ్డి, డాక్టర్ ఎంపిఎన్వి రామకృష్ణ, తహసిల్దార్ కే మస్తాన్, పలువురు వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో దివ్యాంగుడైన కాసుల ఓంకారం కు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా బుధవారం బ్యాటరీ చార్జింగ్ ట్రై సైకిల్‌ను అందజేశారు. ఎంతోకాలంగా బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న ఓంకారం తన పనులు రాను చేసుకునేందుకు అవకాశం కల్పించాలనే లక్ష్యంతో ఈ ట్రై సైకిల్ ను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రభుత్వం బడుగు బలహీ న వర్గాలతో పాటు వికలాంగులను కూడా ఆదుకుంటూ వారికి తగిన సహా యాన్ని అందిస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లిపర బాబి, లింగమనేని బాబు రావు తదితరులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్"

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఘంటసాల లో ప్రభుత్వ ఆసుపత్రిలో భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్" ను వైద్యులు డాక్టర్ ప్రమోద్ డా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ బి వెంకటేశ్వరమ్మ బుధవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై బాధ్యతతో స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో 17 నుంచి అక్టోబర్ 2వ వరకు 15 రోజుల పాటు ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరంలో అసంక్రమిత వ్యాధుల నివారణ కోసం మహిళలకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేస్తారని తెలిపారు. వీటితో పాటు తల్లి బిడ్డలకు వైద్య సేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, బాలికలకు ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధికి స్క్రీనింగ్ పరీక్షలు, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు అందిస్తారన్నారు.

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కేంద్ర ప్రభుత్వం స్వస్థ్ నారి– స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్థ్ నారి– సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలతో అనేకమంది మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం లేదన్నారు. కొందరు కాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగా గుర్తించక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై బాధ్యతతో స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు పదిహేను రోజుల పాటు ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరంలో అసంక్రమిత వ్యాధుల నివారణ కోసం మహిళలకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేస్తారని తెలిపారు. పోషణ అభియాన్ కార్యక్రమంతో పాటు సరైన ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. వీటితో పాటు తల్లి బిడ్డలకు వైద్య సేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, బాలికలకు ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధికి స్క్రీనింగ్ పరీక్షలు, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు అందిస్తారని వివరించారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ప్రభుత్వం 15 రోజులపాటు జరిగే ఈ ప్రత్యేక శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రత్యేక వైద్య పరీక్షల శిబిరం గది, చిన్న పిల్లల వైద్య సేవల గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నాయకులు పర్చూరి దుర్గాప్రసాద్, విశ్వనాధపల్లి పాప, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయ కుమార్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ సుమ చౌదరి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోగినేనిపాలెంలో ఉచిత కంటి పరీక్షలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన సాయిదుర్గా క్లీనిక్, ఆప్టికల్స్ వైద్యుల సేవలు అభినందనీయమని గోగినేనిపాలెం సర్పంచ్ కుంపటి సుశీల అన్నారు. మండల పరిధిలోని గోగినేనిపాలెం పంచాయతీలో సర్పంచ్ సుశీల, ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు సౌజన్యంతో పంచాయతీ ప్రాంగణంలో నాగాయలంకకు చెందిన సాయిదుర్గా క్లీనిక్, ఆప్టికల్స్ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. సీనియర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పీ. వీ. రామారావు ఆధ్వర్యంలో డీ. ఓ. ఏ. లు డాక్టర్ తోట శ్రీలక్ష్మీ, డాక్టర్ ఎం.రేఖన, డాక్టర్ ఎం.సుజిత్, జూనియర్ డాక్టర్ రమాదేవిలు వైద్య సేవలు అందించారు. 60 మంది కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. వీరిలో 11 మందికి శుక్లాల ఆపరేషన్కు ఎంపిక చేయగా, 5 గురు కి కంటి పొరలు ఉండగా, 39 మందికి నామమాత్రపు ధరలతో నాణ్యమైన బ్లూకట్ కళ్లజోళ్లను అందించినట్లు డాక్టర్ పీవీ రామారావు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన సర్పంచ్ సుశీలకు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావుకు, పంచాయతీ కార్యదర్శి బీజే అశ్విని కుమార్, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఘంటసాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుంపటి శరత్ బాబు దంపతులు, కుంపటి సందీప్, కుంపటి రాము, కుంపటి కోటి నాగులు, కుంపటి పోతురాజు, కుంపటి నాగరాజు, కుంపటి శ్రీనివాసరావు, కుంపటి కోటయ్య, గణపనేని సరళ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీకాకుళంలో "స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్"

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళం లో ప్రభుత్వ ఆసుపత్రిలో భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్" ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పానేని రవిప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై బాధ్యతతో స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరంలో అసంక్రమిత వ్యాధుల నివారణ కోసం మహిళలకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భా శయ క్యాన్సర్ పరీక్షలు చేస్తారని తెలిపారు. వీటితో పాటు తల్లి బిడ్డలకు వైద్య సేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, బాలికలకు ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధికి స్క్రీనింగ్ పరీక్షలు, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు అందిస్తారన్నారు. ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని, కోటి, గాదె వెంకటేశ్వరరావు, డాక్టర్లు అనిత, సాయి శరణ్య, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మండలికి అశ్వరావు పాలెం గ్రామస్తులు నివాళి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మారుమూల ప్రాంతమైన దివిసీమను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావుకి దక్కుతుందని అశ్వరావు పాలెం సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ అన్నారు. దివిసీమ గాంధీ మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి అశ్వారావుపాలెం కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లంకమ్మ ప్రసాద్ మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు 1957లోనే ఎంపీగా అవనిగడ్డకు విద్యుత్ సౌకర్యం, 1958లో మొదటి టెలిఫోన్ ఏర్పాటు చేయించారన్నారు. దివిసీమలో ఆరు టెలిఫోన్ ఎక్స్చేంజీలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి టెలిఫోన్ ఏర్పాటు చేయించారన్నారు. ఆయన కృషితోనే పోస్ట్ ఆఫీసులు, అవనిగడ్డ ఆర్టీసీ బస్ డిపో, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు ఏర్పడ్డాయన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీక్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాధ్ ప్రసాద్, అన్నపరెడ్డి వెంకటస్వామి, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు యలవర్తి చిన్నా, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, దాసినేని శ్రీనివాసరావు, విశ్వనాధుని మురళీమోహనరావు, ఉప సర్పంచులు మండలి వెంకటేశ్వర రావు, యక్కటి నాగరాజు, కూటమి నాయకులు బండే రాఘవ, ఘంటసాల కన్నయ్య, కొట్టే విజయ్, ముళ్లపూడి శ్రీను, గుగ్గిలం శ్యాంకుమార్, గరికపాటి శ్రీను, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కమ్మిలి సాయి భార్గవ్, కూరాకుల శివప్రసాద్, బచ్చు వెంకటనారాయణ, మాదివాడ రాము, మైలా హరిబాబు, శోభిల ఏడుకొండలు, అశ్వారావుపాలెం గ్రామ కూటమి నాయకులు డీ.సాంబశివరావు, కే.మస్తాన్ రావు, ఆర్.వెంకటేశ్వరరావు, ఆర్.నాగబాబు, కే.బాలాజీ, కొండవీటి పాండురంగారావు, డీ.బసవ శివ నాగులు, వీ.చేతన్, ఆర్.చందు, వీ.బసవ కుటుంబరావు, కొండవీటి చిన్నరాజు, కటికల సుబ్బారావు, దాసినేని అమరేంద్ర, రేపల్లె ఉదయ్ కుమార్, రేపల్లే శ్రీనివాసరావు, తుంగల రామాంజనేయులు, దాసినేని నరేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.

### మురుగునీటి వ్యవస్థను బాగుపరిచేందుకు

# రూ.130 కోట్ల వ్యయంతో ప్రణాళికను సిద్ధం చేశాం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వర్షం వచ్చినప్పుడు నగరంలో నీరు నిలవకుండా మురుగునీటి వ్యవస్థ ను బాగుపరిచేందుకు 130 కోట్ల రూపాయల వ్యయంతో ప్రణాళికను సిద్ధం చేశామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో 67.57 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన మురికి కాలువలు, సీసీ రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రివర్యులు శంకుస్థా పనలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో జిల్లా జైలులో చాలా కాలంగా మురిగినీటి సమస్య ఉందన్నారు. దీనివల్ల నీరు అంతా నిలిచిపోయి ఉండటంతో వర్షం వచ్చినప్పుడు మునిగిపోతూ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం దృష్టిలో ఉంచుకొని మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ నీరంతటిని తీసుకొని పోయి ప్రధాన కాలువలోకి కలిపే విధంగా కాలువల నిర్మాణం జరుగుతోందన్నారు. వర్షం కురిసినప్పుడు ప్రధాన రహదారి పైన నీరు నిలువ ఉండకుండా ప్రధాన కాలువలోకి ప్రవహించే విధంగా శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించామన్నారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో కూడా జిల్లా కలెక్టర్ మురుగు నీటి వ్యవస్థ లో కొంత అవాంతరాలు ఉన్నాయని చెప్పగా రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి దశలో 13 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారన్నార. ఆ నిధులతో 50 శాతం పనులు పూర్తి చేస్తామనీ, ఇంకా మిగిలిన విస్తరణ అంచనాల పనుల కోసం 115 కోట్ల రూపాయలు తో ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో మురుగునీటి వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్యము, రహదారుల నిర్మాణము తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జైళ్ళ డిఐజి డాక్టర్ వరప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, సబ్ జైల్ సూపరింటెండెంట్ రమేష్, కార్పొరేటర్ అనిత, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు గొర్రెపాటి గోపీచంద్, రొండి కృష్ణ, మునిసిపల్ ఈ ఈ కుబియా నాయక్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు పివి ఫణి కుమార్ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## వేడుకగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు

■ కార్యక్రమాలు విరివిగా పాల్గొన్న మంత్రి కొల్లురవీంద్ర ■ ఆయన వెంట నడిచిన రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్





**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్టణం మున్సిపల్ ఆఫీస్ లో మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు కొబ్బరినూనె, డిటర్జెంట్ సోప్స్, చెప్పులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ పాల్గొన్నారు. అనంతరం మచిలీపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కొల్లు రవీంద్రతో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ పాల్గొన్నారు. 45 వ డివిజన్‌లో జైలు డ్రెయిన్, 10వ డివిజన్ లో జిల్లా కోర్టు సెంటర్ లో సాయిబాబా గుడి పక్కన కల్వర్టు పనుల ప్రారంభోత్సవం, 16 వ డివిజన్‌లో దత్తాశ్రమం ఎదురు సందులో మెయిన్ డ్రైన్, కల్వర్టులు, రెండు కొత్త సి సి రోడ్డు పనుల ప్రారంభోత్సవం కార్యక్రమం, 3వ డివిజన్‌లో సి సి రోడ్డు పనుల ప్రారంభోత్సవం, విశ్వకర్మ జయంతి కార్యక్రమం లో పొల్గొన్నారు. 22 వ డివిజన్ లో ట్రావెలర్స్ బంగ్లా దగ్గర కొత్త మున్సిపల్ కార్యాలయానికి ప్రహరీ గోడ నిర్మాణ పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో, చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హై స్కూల్‌లో జరిగే "స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో పొల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, బండి రామకృష్ణ, మోటమర్రి బాబా ప్రసాద్ మాదివాడ రాము, లోగోశెట్టి స్వామి, అనిత, లంకె ప్రసాద్, పద్మజ, దింతకుర్తి సుధాకర్, మాదిరెడ్డి శ్రీను, అజీమ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా గద్దె క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ





**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా క్రీస్తు రాజు పురం గుణదల, మాచవరం మొగల్రాజపురం ఏరియాలలో టిడిపి యువ నాయకులకు గద్దె క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. విజయవాడ వచ్చిన ప్రమోషన్‌లో భాగంగా యువత పెద్ద ఎత్తున పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతం చేసి దేశ చరిత్రలో విజయవాడ నగరానికి మంచి గుర్తింపు తెస్తామని గద్దె క్రాంతి తెలిపారు. ఈ ర్యాలీలో కొడాలి సోమేశ్వర రావు, దాసరి గాబ్రియేలు, పడాల గంగాధర్, చెన్నుపాటి ఉషారాణి, పటమట సతీష్ చంద్ర, తాడి బాబురావు, కృష్ణమోహన్, హనీఫ్, జగరపు బాలు పాల్గొన్నారు.



### పోతురాజు స్వామి గుడి ఆవరణలో అన్న సంతర్పణ

**నాగయలంక సెప్టెంబర్ 17 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో వేంచేసి ఉన్న పోతు రాజస్వామి దేవస్థాన ప్రాంగణంలో బుధవారం కొల్లూరి విజయలక్ష్మి,ప్రథమ వర్ధంతి సందర్భంగా అల్లుడు, లాం.గంగాధర్ రావు, కుమార్తె మాధవి కళ్యాణి(యుఎస్ఏ)వారి ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వితరణ జరిగినది. కార్యక్రమానికి, చుట్టుపక్కల ప్రాంత ప్రజలు,స్వామి వారి భక్తులు, ఆశ్రమ ప్రాంత నివాస సస్థులు, విచ్చేసి అన్న ప్రసాదము, తీర్థ ప్రసాదము, భక్తి శ్రద్ధలతో భుజించారు.

### మానవత సేవా సంస్థ శుభ్రత కార్యక్రమం

**డస్ట్‌బిన్లు, ఆర్థిక సహాయం అందజేత**




**గన్నవరం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో రైతు బజారు ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నలభై చెత్త బుట్టలు, రెండు బండ్లు రైతు బజారు అధికారి శ్రీనివాస్‌కు, రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు, వ్యాపారులకు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద్, కార్యదర్శి వి.వి. కృష్ణమోహన్, ఖజానాదికారి పొట్లూరు రామకృష్ణారావు, డైరెక్టర్లు గన్నే వెంకటరావు, ముక్కామల సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పతంజలి ఆహార పరిశ్రమ ఉప ప్రధాన నిర్వాహకుడు కలపాల శ్రీనివాస్, రైతు బజారు అధికారి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాగంటి శ్రీనివాసరావు ఐదు వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అదే విధంగా పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఉంగుటూరు గ్రామానికి చెందిన డోలా సన్యాసినాయుడు కు మానవత సంస్థ సభ్యులు మూడు వేల రూపాయల సహాయం అందించారు.

### 17 నుండి పోషకాహార మాసోత్సవాలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల అంగన్వాడి సెంటర్లలో ఈనెల 17 నుండి 16 వరకు పోషకాహార మహోత్సవాలు నిర్వహించనున్నట్లు సెక్టార్ సూపర్వైజర్ రమా నాగమణి బుధవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ 8 వ జాతీయ పోషకాహార మాసోత్సవాలు. అంగన్వాడీ కేంద్రం నుండి అందించే పౌష్టికాహారం గర్భవతులు బాలింతలు పిల్లలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఘంటసాల సెక్టార్ మల్లంపల్లి -2 అంగన్వాడీ కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో తల్లుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999